తేదీ: 10/01/2018

**బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 (సహకార సొసైటీలకు వర్తించేది-AACS), సెక్షన్ 35ఎ క్రింద నిర్దేశం (డైరెక్షన్)- గోమతి నగరియా సహకరి బ్యాంక్ లిమిటెడ్, జౌన్పూర్ (ఉత్తరప్రదేశ్)**

గోమతి నగరియా సహకరి బ్యాంక్ లిమిటెడ్, జౌన్పూర్ (ఉత్తరప్రదేశ్) పై విధించిన నిర్దేశాన్ని పాక్షికంగా మారుస్తూ, భారతీయ రిజర్వు బ్యాంకు జులై 03, 2017 నాటి నిర్దేశంతో సరళీకృతం చేసింది. ఇప్పుడు, సవరించిన నిర్దేశంలో పేర్కొన్న షరతులకు లోబడి, డిపాజిటుదారు ₹ 30,000/- (రూపాయలు ముప్పై వేలు మాత్రమే) తిరిగి తీసుకోవడానికి అనుమతించబడుతుంది. జులై 3, 2017 నాటి నిర్దేశాలలో ఏ మార్పు లేదు. బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 (సహకార సొసైటీలకు వర్తించేది), సెక్షన్ 35ఎ క్రింద, జులై 10, 2017 నాటికి బ్యాంకు, నిర్దేశాల అమలులో వుంది. అట్టి వాటిని, జనవరి 8, 2018 నాటి నిర్దేశంతో, జులై 10, 2018 వరకు పొడిగించడమైనది. జనవరి 08, 2018 తేదీ నాటి డైరెక్టివ్ ప్రతి ప్రజా వీక్షణ కోసం బ్యాంకు యొక్క ప్రాంగణంలో ప్రదర్శించబడింది.

పైన తెలిపిన సరళీకృత నిర్దేశాలు, డిపాజిటర్ల కష్టాలను తగ్గించడానికి ఉద్దేశింపబడినవేకానీ, బ్యాంక్ యొక్క ఆర్థిక స్థితిలో మెరుగుదలను లేదా క్షీణతకు కొలమానంగా తీసుకోకూడదు. పరిస్థితుల మీద ఆధారపడి, రిజర్వు బ్యాంకు నిర్దేశాలలో సవరణలు చేయవచ్చు.

**అజిత్ ప్రసాద్**

అసిస్టెంట్ అడ్వైజర్

**పత్రికా ప్రకటన: 2017-2018/1897**